ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.04.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలో 10 ఏళ్ల భారతీయ జనతా పార్టీ పాలనపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఈ రోజు నయ వంచన పేరుతో చార్జ్ షీట్ విడుదల చేసింది.
2. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్సభ స్థానాల్లో ఇంతవరకు 547 మంది అభ్యర్థులు 856 నామినేషన్ పత్రాల సెట్లను దాఖలు చేశారు. నామినేషన్ల గడువు ఈరోజుతో ముగియనుంది.
3. యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్ లో విద్యుదుత్పత్తికి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ అనుమతులు ఇచ్చిందని అధికారులు తెలిపారు.
4. రాష్ట్రంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 12 మంది మరణించారు.

CONG CHARGE SHEET

కేంద్రంలో 10 ఏళ్ల భార తీయ జనతా పార్టీ పాలనపై  తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఈ రోజు నయ వంచన పేరుతో  చార్జ్ షీట్ విడుదల చేసింది. పదేళ్ల మోసం... వందేండ్ల విధ్వంసం పేరుతో రూపొందించిన ఈ  చార్జ్ షీట్ ను గాంధీ భవన్ లో టీపీసీసీ  అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..... ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క  తో కలిసి ఈ ఉదయం  విడుదల చేశారు. గత పదేళ్లలో  దేశంలోపెరిగినపెట్రోల్ డీజిల్ ధరలు, నల్లధనం వెనక్కు తీసుకు రాలేక పోవటం, 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోవటంతో పాటు తెలంగాణకు ఒక్క యూనివర్సిటీ కూడా మంజూరు చేయకపోవడంతోపాటు  వైఫల్యాలను ఆ  చార్జ్ షీట్ లో  పేర్కొన్నారు. గత పదేండ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్న అంశాన్ని కూడా  ఆ  చార్జ్ షీట్ లో  పేర్కోన్నారు.  ఈ  కార్యక్రమంలో  మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

SDP NE

NOMINATIONS LEAD

రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్సభ స్థానాల్లో ఇంతవరకు 547 మంది అభ్యర్థులు 856 నామినేషన్ పత్రాల సెట్లను దాఖలు చేశారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటల వరకు దాఖలైన నామినేషన్ పత్రాల వివరాలను ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఈ మేరకు  వెల్లడించింది.  ఇంతవరకు, మల్కాజ్గిరి లోక్సభ స్థానంలో గరిష్టంగా 53 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, ఆదిలాబాద్ లోక్సభ నియోజకవర్గంలో అత్యల్పంగా 12 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేన్ల  దాఖలు పూర్తయ్యేసరికి ఈ సంఖ్య మారుతుంది. కాగా, నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ మధ్యాహ్నం 3 గంటలకు గడువు ముగుస్తుంది.  మరోవైపు, నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ రోజు చివరి రోజు కావడంతో పలు ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేస్తున్నారు.

MSL

NOMINATIONS GADUVU

ఈ రోజు స్వీకరించిన నామినేషన్లను అధికారులు రేపు పరిశీలించనున్నారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నాలుగో దశలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తోపాటు బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ, బెంగాల్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లోని మొత్తం 96 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి.

DESK

ADD NOMINATIONS

కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ తరుపున ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి... పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ నేడు నామినేషన్ దాఖలు చేసారు. కరీంనగర్ ఎన్నికల అధికారి పమెల సత్పతి కి ఆ పార్టీ సీనియర్ నేత, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి లతో కలిసి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం కరీంనగర్ ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ మాట్లాడుతూ.... మీ అందరి కోసం గుజరాత్ నుంచి వచ్చాం అని తెలిపారు... 400 సీట్లకు పైగా మెజారిటీతో ఈసారి మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడబోతోందని...... ఇప్పటికే గుజరాత్ లో ఒక ఎంపి స్థానం గెలుచుకున్నామని ఆయన చెప్పారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా మొహాద్ సద్దాం ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు అందజేశారు.

మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గా అజ్మీర సీతారాం నాయక్ మూడవ సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు ఈ రోజు అందచేశారు.

నామినేషన్ లకు చివరి రోజు కావడంతో నల్లగొండ పార్లమెంట్ స్థానానికి ఈరోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్ లు దాఖలుఅవుతున్నాయి. నిన్నటి వరకు వివిధ పార్టీలతో పాటు స్వతంత్రులుగా 22మంది అభ్యర్దులు 33సెట్ల నామినేషన్ లు దాఖలు చేయగా, ఈరోజు మధ్యాహ్నానికి ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్వో దాసరి హరిచందన కు సమర్పించారు..... ఈ రోజు మధ్యాహ్నం 3గంటల లోపు ఆర్వో కార్యాలయానికి వచ్చిన వారందరి దరఖాస్తులు స్వీకరిస్తామని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

PTC....KRMNR/ SRD/MHBD/NLG

CONGRESS CANDIDATES

రాష్ట్రంలోని 17 లోక్ సభ స్థానాలలో ఇప్పటి వరకు 14 మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెండింగ్‌లో ఉన్న మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఖమ్మం అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిగా రాజేందర్ రావు, హైదరాబాద్ అభ్యర్థిగా మహమ్మద్ సమీర్‌లను ప్రకటించింది. ఈమేరకు ఏఐసీసీ తుదిజాబితాను విడుదల చేసింది. మరోవైపు త్వరలో జరగబోయే ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించింది.

DESK

ADB CONSTIUEANCY STORY

తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో నియజక వర్గాల సమాచార ధారావాహికలో ఇప్పుడు ఆదిలాబాద్ ఎస్టీ నియోజకవర్గం గురించి ప్రత్యేక కధనాన్ని విందాం. ఆదివాసీల జిల్లా ఆదిలాబాద్ లోకసభ నియోజకవర్గం ప్రస్తుతం మూడు జిల్లాల్లో విస్తరించి ఉంది. నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముధోల్ శాసనసభ స్థానాలు, కొమురంభీం జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ ఉండగా ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్, ఆదిలాబాద్ శాసనసభ స్థానాలు దీని పరిధిలో ఉన్నాయి. మా విలేకరి రమాకాంత్ దేశ్పాండే అందిస్తున్న నివేదిక

VOICE CAST : లోక్ సభ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బీఆరేస్ లు ప్రచారం ముమ్మరం చేశాయి. ఆదిలాబాద్ లోక్ సభ పరిధిలో ఏడు

అసెంబ్లీ సెగ్మెంట్లలో 16 లక్షల 44 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో నాలుగు స్థానాలు బిజెపి కైవసం చేసుకోగా ఎంపి సిట్టింగ్ స్థానాన్ని గెలుస్తామని దీమాగా ఉంది. ఎస్టీ నియోజకర్గం కావడంతో ప్రధాన పార్టీలు ఆదివాసీలను బరిలో నిలిపాయి. ఆదిలాబాద్ లోక్ సభ స్థానానికి మొదటిసారి ఓ మహిళ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా అత్రం సుగుణ అవకాశం దక్కింది. మూడు పార్టీల అభ్యర్థులు ఉపాద్యాయ వృత్తిలో ఉన్న వారే పోటీ పడుతున్నారు. బిజెపి అభ్యర్థి నగేష్ మినహా బీఆరేస్, కాంగ్రెస్ అభ్యర్థులు కొత్త వారే. బీఅరెస్ నుంచి బిజెపి లోకి చేరిన గొడెం నగేష్ ను బరిలో నిలిపింది. బీఅరెస్ నుంచి అత్రం సక్కు, కాంగ్రేస్ నుంచి అత్రం సుగుణ, బిఎస్పీ నుంచి మెస్రం జంగు బరిలొ ఉన్నారు. బిజెపి, కాంగ్రేస్, బీఅరెస్ ల మధ్య త్రిముఖ పోటి నెలకొంది. ప్రధాన పార్టీలు వ్యుహా, ప్రతి వ్యుహాలతో ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇప్పటికెస్ బిజెపి నుంచి ప్రధాని, కేంద్ర మంత్రిలు, కాంగ్రేస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఅరేస్ నుంచి కెటీఆర్ ఎన్నికల సభలు నిర్వహించారు.

PTC ADB

YADADRI POWER PLANT

యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్ లోవిద్యుదుత్పత్తికి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మంత్రిత్వశాఖ నిన్న విధివిధానాలు విడుదల చేసింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి గతంలో జారీచేసిన పర్యావరణ అనుమతి ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సస్పెండ్ చేసింది. స్వదేశీ బొగ్గుతోపాటు, విదేశీ బొగ్గును ఉపయోగించేందుకు అనుమతులున్న ఈ ప్లాంట్‌ను స్వదేశీ బొగ్గు మాత్రమే వినియోగించేలా నిర్మిస్తుండటమే ఇందుకు కారణం. దీంతో ఈసీ ఉత్తర్వుల్లో పలు సవరణలు చేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సూచించింది. 4 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ను నల్గోండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో నిర్మించారు.

DESK

ROAD ACCIDENTS

రాష్ట్రంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 12 మంది మరణించారు. సంగారెడ్డి జిల్లా ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 3వ గేటు వద్ద ఈ ఉదయం వేగంగా వస్తున్న కారు- లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు.

సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద జాతీయ రహదారిపై ఈ తెల్లవారుఝామున మరో ప్రమాదంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించారు. రోడ్డు పై ఆగి ఉన్న లారీని వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరణించన వారిలో నలుగురు పురుషులు, ఒక మహిళ, పాప వున్నారు. మృతులు హైదరాబాదు నుండి విజయవాడ వెళుతున్నట్టు గా తెలిసింది. జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న లారీ అకస్మాత్తుగా చెడిపోయి రోడ్డుపై ఆగిపోవటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు.

వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై నిన్న రాత్రి జరిగిన మరొక్క రోడ్డు ప్రమాదం లో నలుగురు యువకులు మరణించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో . ప్రైవేట్ బస్సును ఒక బైక్ ఢీ కొట్టడంతో బైక్ పై వెళ్తున్న ముగ్గురు యువకులు ప్రమాద స్థలంలోనే మరణించగా ...... తీవ్ర గాయాల పాలైన ఒక యువకుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరణించిన వారు ఇల్లంద గ్రామానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు.

DESK/PTC SRPT/PTC WGL